జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 24-2-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 257 పేజీలు: 4 వెల : రూ.7


# జోహార్.. ఎర్రన్న



* నిమ్మాడ ఘాట్‌లో ఎర్రన్నకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు నివాళి * పుష్పాంజలి ఘటించిన నేతలు, అభిమానులు, కుటుంబ సభ్యులు * ఎర్రన్నాయుడు ప్రస్థానం.. రేపటి తరానికి స్ఫూర్తిదాయకం * కొనియాడిన వక్తలు * జిల్లావ్యాప్తంగా ఎర్రన్నకు నివాళి

**కోటబొమ్మాళి/సంతబొమ్మాళి, ఫిబ్రవరి 23 (వార్త):** దివంగత నేత, ఉత్తరాంధ్రుల ఆశాకిరణం కింజరాపు ఎర్రన్నాయుడు 68వ జయంత్యుత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. నిమ్మాడలోని ఎర్రన్నాయుడు ఘాట్ వద్ద, జిల్లా టీడీపీ కార్యాలయంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఎర్రన్నకు నివాళులు అర్పించారు. కేంద్ర మాజీ మంత్రి ఎర్రన్నాయుడు స్వగ్రామం నిమ్మాడలోని ఘాట్ దగ్గర ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎర్రన్నాయుడు కుమారుడు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కోటబొమ్మాళి మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఓఎస్డీ కింజరాపు ప్రభాకర్ రావు, ఎర్రన్నాయుడు సతీమణి విజయమ్మలు.. ఎర్రన్నాయుడుకు నివాళులు అర్పించారు. అభిమానులు ఆయన సేవలను స్మరించారు. దేశం గర్వించదగ్గ నేతలలో ముఖ్యంగా ఉత్తరాంధ్ర నుంచి రాణించిన నేతలలో ఎర్రన్న అగ్రగణ్యులని కీర్తించారు. ఈ ప్రాంత ప్రజా ప్రయోజనాల కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆయన తమ మధ్య లేకపోయినా ప్రజలు తమను తమ కుటుంబాన్ని ఎంతగానో ఆదరిస్తున్నారని, ఎప్పటికీ ఏమిచ్చినా తీరని రుణంలాంటిదని ఎర్రన్న ఆశయ స్ఫూర్తిని అందుకుని పనిచేయడంలో నిజమైన ఆనందం దాగి ఉందని మంత్రులు అన్నారు. దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు జయంతిని పురస్కరించుకుని అభిమాన గణం తరలి వచ్చారు. ఆయనకు నివాళులు అర్పించారు. జోహార్ ఎర్రన్న అంటూ నినాదాలు చేశారు. నివాళులు అర్పించిన వారిలో పలాస మాజీ శాసన సభ్యులు గౌతు శ్యామ సుందర శివాజీ, శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, పాతపట్నం శాసన సభ్యులు మామిడి గోవిందరావు, మాజీ శాసన మండలి సభ్యులు విశ్వ ప్రసాద్, టీడీపీ నాయకులు బోయిన గోవింద రాజులు వెలమల కామేశ్వరరావు, విజయలక్ష్మి, బగాది శేషగిరిరావు, పినకాన అజయ్ కుమార్, మల్ల బాలకృష్ణ, చంద్రశేఖర్, పోలాకి చంద్రశేఖర్ జిల్లా నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.

# సూదికొండలో ఉద్రిక్తత



* ఆక్రమణల తొలగించిన రెవెన్యూ, పోలీసు యంత్రాంగం * అడ్డుకున్న స్థానికులు * కేసులు పెడతామన్న అధికారులు * కన్నీరుమున్నీరైన లబ్ధిదారులు * పట్టాలు ఉన్న వారికి వేరేచోట స్థలం కేటాయిస్తామన్న రెవెన్యూ అధికారులు

**పలాస, ఫిబ్రవరి 23 (వార్త):** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల సూదికొండలో ఆక్రమణల పేరుతో రెవెన్యూ అధికారులు ఆదివారం తొలగింపు కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. ఆక్రమణల తొలగింపును స్థానికులు అడ్డుకున్నారు. జేసీబీకి ఎదురుగా నిల్చొని ముందుకు వెళ్లకుండా ఆందోళనకు దిగారు. ఈ తరుణంలో రెవెన్యూ

... మిగతా 3లో

# ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలు

* పరీక్షలు రాసిన 9419 మంది అభ్యర్థులు * కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు
* పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**శ్రీకాకుళం, ఫిబ్రవరి23 (వార్త):** జిల్లా కేంద్రమైన శ్రీకాకుళం, ఎచ్చెర్లలో గ్రూప్-2 పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. ఎచ్చెర్లలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించారు. ఉదయం సెషన్‌లో జరిగిన పరీక్షకు మొత్తం 5,535 మంది అభ్యర్థులకు గాను 4,715 మంది హాజరుకాగా 820 మంది గైర్హాజరయ్యారు. అలాగే, మధ్యాహ్నం సెషన్‌లో జరిగిన పరీక్షకు 4,704 మంది హాజరుకాగా 831 మంది గైర్హాజరయ్యారు. శ్రీకాకుళం కేంద్రంగా ఆర్ట్స్ కాలేజ్, మహిళా డిగ్రీ

... మిగతా 3లో



# తిరువీధిలో.. దేవదేవుడు

4లో


* నేత్రోత్సవంగా.. రథోత్సవం * మందసలో ఊరేగిన వాసుదేవ పెరుమాళ్ * భక్తిశ్రద్ధలతో స్వామి వారికి చక్రతీర్థం * తరలివచ్చిన భక్తజనం

## శైవ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 23 (వార్త):** మహాశివరాత్రి సందర్భంగా శ్రీకాకుళం జిల్లాలోని ఆర్టీసీ డిపోల నుంచి వివిధ శైవ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.విజయ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా నుంచి మహాశివరాత్రికి 60 ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్నారు. రణస్థలం నుంచి రామతీర్థాలకు 30 బస్సులు, టెక్కలి నుంచి రావివలసకు 12 బస్సులు, పలాస నుంచి సాబకోటకు 12 బస్సులు, శ్రీముఖలింగానికి 6 ప్రత్యేక బస్సులు వేస్తున్నామన్నారు. సాధారణ టికెట్ ధర చెల్లించి ప్రయాణీకులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని, అవసరమైన పక్షంలో ఇంకా అదనంగా బస్సులు నడుపుతామని తెలిపారు. ఆటోలు, ఇతర ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా సురక్షితమైన ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని కోరారు. ఆదివారం శ్రీకాకుళం నుంచి శ్రీశైలానికి ప్రత్యేకంగా ఒక సూపర్ లగ్జరీ బస్సును నడుపుతున్నామన్నారు. శ్రీకాకుళం నుంచి శ్రీశైలం వెళ్లే ప్రత్యేక సర్వీసునకు ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ సౌకర్యం కల్పించడమైనదని, ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మహోన్నత వ్యక్తి.. ఎర్రన్నాయుడు

* కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు
* జిల్లాలో ఘనంగా ఎర్రన్న 68వ జయంతి ఉత్సవాలు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 23 (వార్త):** ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారి కీర్తి ప్రతిష్టలను తెలియజేసే మహోన్నత వ్యక్తి స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎర్రన్నాయుడు 68వ జయంతి ఉత్సవాలు శ్రీకాకుళం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఎనలేని సేవలు అందించారని, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకునిగా అటు పార్టీకి ఇటు ప్రజలకి మరువలేని నాయకత్వం అందించగలిగారని, అతని ఆశయాలు మా అందరికీ మార్గదర్శకమని అన్నారు. తెలుగువారి గొంతు ఐక్యరాజ్యసమితిలో వినిపించి తెలుగువారి గొప్పతనాన్ని ప్రపంచానికి తెలిపే విధంగా మహోన్నత నాయకునిగా కీర్తింపబడ్డారని అందువల్ల ఆయనను ఈ తెలుగుజాతి ఎన్నటికీ మరువలేదని తెలిపారు. ఆయన జ్ఞాపకాలు ఆయన నాయకత్వం క్రమశిక్షణ, పట్టుదల అన్నీ కూడా నేటి తరానికి ఎంతో అవసరమన్నారు. ఆయన చూపే మార్గమే ఎంతో మహోన్నతమైన స్థాయికి తీసుకువెళుతుందని ఎన్నటికీ తెలుగుజాతి ఇటువంటి నాయకుడిని మరువలేదని తెలిపారు. శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి, తెలుగు రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, ఎన్నటికీ ఈ తెలుగు గడ్డ మరువని నాయకుడని, అన్నారు. ఆయన ఆశయాలు నేటి తరానికి ఎంతో అవసరమని, ఆయన చూపే ప్రేమ అభిమానాలు గౌరవం, రాబోయే భవిష్యత్తుకు కూడా ఎంతో ఉపకరిస్తుందని. ఆయన చూపే మార్గం అందరికీ ఆదర్శమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం తీసుకువచ్చేది తెలుగుదేశం పార్టీ అయితే తెలుగుదేశం పార్టీని మహోన్నత స్థాయికి తీసుకు వెళ్లే ఘనత ఎర్రన్నకి దక్కుతుందని. అన్ని తరాలకి ఆదర్శవంతుడిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.


## ప్రజాసేవలో తిరుగులేని నాయకుడు ఎర్రన్నాయుడు



**పలాస, ఫిబ్రవరి23 (వార్త):** ప్రజా సేవలో తిరుగులేని నిబద్ధత, నిజాయితీ, ఆత్మీయత కలబోసిన నాయకుడు కింజరాపు ఎర్రన్నాయుడు అని పలాస టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి అన్నారు. ఆదివారం పలాస టీడీపీ కార్యాలయంలో కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా మచ్చలేని నాయకుడని, ప్రజల సమస్యలపై ఆయన స్పందించే విధానం, అనేక క్లిష్టమైన సంస్థలపై పోరాటం చేసే తత్వం నేటి తరానికి ఆదర్శనీయమని కొనియాడారు. ఎంత ఎత్తుకు ఎదిగిన మూలాలు మర్చిపోని ప్రజానాయకుడు ఎర్రన్నాయుడు అని అన్నారు. ప్రజలకు న్యాయం చేయాలని బలమైన సంకల్పం గల వ్యక్తి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, టీడీపీ నాయకులు గాలి కృష్ణారావు, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, లోడగల కామేష్, కుత్తుమ లక్ష్మణ్, టంకాల రవిశంకర్ గుప్తా, జి.సూర్యనారాయణ, కింజరాపు అభిమానులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మహానుభావుడు.. ఎర్రన్నాయుడు

**మందస, ఫిబ్రవరి 23(వార్త):** కేంద్ర మంత్రిగా, ఎంపీగా కింజరాపు ఎర్రన్నాయుడు ఎన్నో మంచి సేవలు అందించారని, ఆయన మహానుభావుడని పలువురు వక్తలు అన్నారు. కింజరాపు ఎర్రన్నాయుడు 68వ జయంతి కార్యక్రమం మందస పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మందస మండల అధ్యక్షుడు భావన దుర్యోధన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ధ్వజస్తంభం ఎర్రన్న అని, దేవాలయం ముందు ధ్వజస్తంభంలా నిలిచిన ఎర్రన్న భౌతికంగా దూరమైనప్పటికీ ప్రతీ తెలుగుదేశ కార్యకర్త గుండెల్లో ముద్రవేసుకున్నారన్నారు. ఆయన స్మృతులు చెరగనివని, చెరపలేనివన్నారు. స్వర గాంభీర్యం పార్టీకి కొండంత అండగా నిలిచిన వ్యక్తిత్వమని, ఉత్తరాంధ్ర ఉరుము, మెరిసిన మెరుపు అన్నారు. ప్రత్యర్థుల గుండెల్లో కుదుపుగా నిలిచారన్నారు. సమాజం పట్ల బాధ్యత గుర్తెరిగి ఎర్రన్నాయుడు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. అన్నగారికి అత్యంత ప్రీతిపాత్రులని, చంద్రబాబుకి వెన్నుదన్ను అని, ఆయన మన మధ్యలేకపోయినా వారి నిబద్ధత, విశ్వసనీయత ప్రజలలో పార్టీతో నిలిచి ఉంటుందన్నారు. ముందుగా ఎర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దాసరి తాతారావు, రట్టి లింగరాజు, దేవరశెట్టి మార్కండేయులు, గార కృష్ణారావు, తమిరి భాస్కరరావు, గువ్వాడ లక్ష్మినారాయణ, మందస మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణ భారతిలో ఫేర్‌వెల్ డే వేడుకలు



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి23 (వార్త):** స్థానిక స్వర్ణ భారతి జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులకు, ప్రథమ సంవత్సర విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికే కార్యక్రమాన్ని చేపట్టారు. కళాశాల ఇన్చార్జ్ చాట్ల రాముడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ క్రైమ్‌లో చిక్కుకోకుండా, ప్రస్తుత టెక్నాలజీని తమ ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగించుకోవాలనీ, విద్యార్థుల చదువు కేవలం మార్కుల కోసం కాకుండా, సమాజ మార్పు కోసం ఉపయోగపడేలా ఉండాలన్నారు. తద్వారా రాష్ట్ర, దేశ అభివృద్ధిలో అత్యున్నత పాత్ర పోషించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా మెలగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలను బహుకరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, నాటక, నృత్య కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జల్లు జయప్రకాష్, కె.సందీప్, అధ్యాపక, సిబ్బంది పాల్గొన్నారు.

## శత శాతం ఉత్తీర్ణతకు కృషి చేయండి



**వంగర, ఫిబ్రవరి 23 (వార్త):** పదో తరగతిలో శతశాతం ఫలితాలు సాధించాలని మండల విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. వంగర మండల కేంద్రంలో వివేక్ మాస్టర్ మైండ్స్ హైస్కూల్‌లో ఆదివారం సాయంత్రం 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.ఈశ్వరరావు, కె.పారి నాయుడు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒలింపియాడ్‌లో మెరిసిన యూనివర్సియల్ విద్యార్థులు




**మెళియాపుట్టి, ఫిబ్రవరి 23(వార్త):** ఒలింపియాడ్ జిల్లాస్థాయి పోటీల్లో చాపరలోని యూనివర్సియల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్టు పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ కలమట శేఖర్ ఆదివారం తెలిపారు. వేద ఇంటర్నేషనల్ ఏఐ అకాడమీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డిల్లీ పబ్లిక్ పాఠశాలలో నిర్వహించిన ఒలింపియాడ్ పాఠశాలలో 4వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థుల వరకు సుమారు 20 పైగా పాఠశాలలకు చెందిన సుమారు 700 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారన్నారు. అందులో తమ పాఠశాల నుంచి నాల్గవ తరగతి విద్యార్థి పొలాకి జ్ఞానశ్రీ ప్రథమ స్థానం, 6వ తరగతికి చెందిన ధర్మాన శృతి ద్వితీయ స్థానం, టంకాల రమ్య తృతీయ స్థానంలో నిలిచారన్నారు. వీరిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## నేడు హరిపురంలో రైతుల సమావేశం

**మందస, ఫిబ్రవరి 23(వార్త):** మందస మండలంలోని హరిపురంలో మార్పు గ్రంథాలయంలో సోమవారం రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. రైతులు వ్యవసాయం చేయడానికి సమృద్ధిగా నీరు, గిట్టుబాటు ధర ఈ రెండూ ఉంటే ఎలాంటి భరోసాలు అవసరము ఉండదని వారన్నారు. రైతులంతా రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా వంశధార నదీ జలాలను సాగు కొరకు సాధించుటకు సమయాత్తము కావాలన్నారు. ఉదయం 9.30 గంటలకు హరిపురము మార్పు గ్రంథాలయమునకు చేరి, మీ అమూల్యమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని, భవిష్యత్ కార్యాచరణ కు తోడ్పడాలని కోరారు.

# తెలుగు మహాసభలకు కేంద్రమంత్రికి ఆహ్వానం

**సోంపేట, ఫిబ్రవరి23(వార్త):** రాయపూర్‌లో మార్చి 8,9తేదీల్లో జరిగే తెలుగు మహాసభలకు హాజరుకావాలని కోరుతూ కేంద్ర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు మహాసభలు కన్వీనర్ లండ రుద్రమ్మూర్తి, జిల్లా ప్రచారకర్త పొట్టి శివకుమార్, మంచినీళ్లపేట సర్పంచ్ గుల్ల చిన్నారావు, జిల్లా సాంస్కృతిక విభాగం ప్రతినిధి గుత్తు చిన్నారావు ఆహ్వాన పత్రికను ఆదివారం అందజేశారు. మహాసభల నిర్వహించే తీరును ఆయనకు వివరించారు. రాయపూర్, భిలాయ్, బిలాస్పూర్, జగదల్పూర్, దుర్గ్ ప్రాంతాల్లో శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారే అధిక సంఖ్యలో ఉన్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం తెలుగు భాష అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులన్నీ తెలుగులోనే ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడం, తెలుగు వారికి ఆనందానికి గురిచేసిందన్నారు. ఈ నేపథ్యంలోనే రాయపూర్‌లో జరగబోయే తెలుగు మహాసభలకు ఈ ప్రాంతానికి చెందిన ఎంపీ రామ్మోహన్ నాయుడు హాజరై తన సందేశాన్ని ఇవ్వాలని కోరారు. 1997లో ప్రవాసాంధ్ర ప్రజానాట్యమండలి ఆహ్వానం మేరకు అప్పటి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న ఎర్రన్నాయుడు భిలాయ్ హాజరయ్యారన్నారు. తెలుగు మహాసభలకు వస్తానని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు హామీ ఇచ్చారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## వెంకటరమణమ్మ నేత్రాలు దానం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 23 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని న్యూ కాలనీకి చెందిన బరాటం వెంకటరమణమ్మ (84) ఆదివారం మృతి చెందింది. ఆమె నేత్రాలను దానం చేసేందుకు కుమార్తెలు విమల కుమారి, రమాదేవి, ఉషలు నిర్ణయించుకుని రెడ్‌క్రాస్ ప్రతినిధి నంది ఉమాశంకర్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ జగన్మోహనరావుకు సమాచారం అందజేశారు. దీంతో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి సుజాత, నంది ఉమా శంకర్‌ల ద్వారా ఆమె కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి. ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. దాత కుటుంబ సభ్యులను రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు, సెక్రటరీ బలివాడ మల్లేశ్వరరావు, ట్రెజరర్ దుర్గా శ్రీనివాస్ అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానంపై అవగాహన, చైతన్యం ప్రజల్లో బాగా పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత, ప్రజలు కృషి చేయాలన్నారు. నేత్ర దానం చేయాలనుకునే వాళ్లు 78426 99321 నంబరుకు కాల్ చేయాలని కోరారు.



## 31 కిలోల గంజాయి స్వాధీనం

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 23 (వార్త):** ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌లో శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఇద్దరు వ్యక్తుల నుంచి 31.110 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని సీఐ ఎం.చిన్నం నాయుడు తెలిపారు. రైల్వేస్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిద్దరూ ఒడిశాలోని కోడల గ్రామానికి చెందిన దీపక్ వద్ద నుంచి గంజాయిని గుజరాత్ రాష్ట్రం, సూరత్ నగరంలో దీపక్ సూచించిన వ్యక్తికి అందజేయడానికి వెళుతుండగా పట్టుబడ్డారన్నారు. వీరిపై కేసు నమోదు చేశామన్నారు.

## 39 మంది రక్తదానం

**సోంపేట, ఫిబ్రవరి 23 (వార్త):** పద్మనాభపురం గ్రామంలో స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో మెగా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 39మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాతలకు సంస్థ ప్రతినిధులు ఎం.క్రిష్ణచంద్ర, ఎం.లింగరాజు, ఎం.త్రినాథ్, ప్రద్యుమ్న, సుప్రీత్, బాపూజీ ప్రాణదాత రక్తనిధి ప్రతినిధులు సాయి మహంతి, శివంగి సాయి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

- ఎవరూ అలసత్వం వహించవద్దు
- నిబంధనలు మేరకు నడుచుకోండి
- ఛీఫ్ సూపరింటెండెంట్లకు సూచించిన ఆర్డీవో ప్రత్యూష



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 23 (వార్త):** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష అన్నారు. వచ్చేనెల ఒకటినుంచి నిర్వహించనున్న పరీక్షల నేపథ్యంలో సింగుపురం ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం నియమించబడిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్‌లకు ఇచ్చిన శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పరీక్షలు పట్ల అలసత్వం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదన్నారు. ఎటువంటి అజాగ్రత్త, అలసత్వం చూపవద్దని, పై అధికారులు ఇచ్చిన ఆదేశాలను, ఇంటర్మీడియట్ బోర్డు ఇచ్చిన హ్యాండ్ బుక్‌లో మార్గదర్శకాలను పాటించాలన్నారు. జిల్లా కలెక్టర్, కమిషనర్ నిరంతరం పర్యవేక్షణ చేస్తుంటారన్నారు. ప్రశ్న పత్రాలు, ఆన్సర్ బుక్స్ విషయంలో మరింత జాగ్రత్త వహించాలన్నారు. అన్ని ప్రశ్న పత్రాలు పోలీస్ స్టేషన్ లో హ్యాండ్ బుక్ లో తెలియ చేసిన విధంగా అమర్చు కొని పరీక్ష జరుగుతున్న రోజు ఉదయం 8:15 గంటల కి పై అధికారులు తెలియచేసిన సెట్‌ను మాత్రం బయటకు తీసి, 8.30 గంటలకు పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రానికి వెళ్లి పరీక్ష నిర్వహించాలని రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీసరు ప్రగడ దుర్గారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్ష నిర్వహణ కమిటీ సభ్యులు భీమేశ్వర రావు, పి వి ఎల్ నారాయణ రావు, సింహాచలం, శ్యాం సుందర్, రామచంద్రరావు, వివిధ చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్స్ పాల్గొన్నారు.

## సూదికొండలో ఉద్రిక్తత

(మొదటిపేజి తరువాయి)







అధికారులతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. పురుషోత్తపురం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్51లో పునాదులను జేసీబీతో తొలగించే ప్రక్రియను నిలిపివేయాలని పునాదులు వేసుకున్న నిరుపేదలు నినాదాలు చేశారు. రెవెన్యూ అధికారుల తీరును తప్పు పట్టారు. తామంతా నిరుపేదలమని, కాయకష్టం చేసుకుని జీవనం సాగిస్తున్నామని తాము వేసుకున్న పునాదులు తొలగించ వద్దంటూ తహశీల్దార్‌ను చుట్టుముట్టారు. మరి కొందరు తమ వద్ద గతంలో టిడిపి ఎమ్మెల్యే గౌతు శివాజీ హయాంలో మంజూరు చేసిన పట్టాలు ఉన్నాయని రెవెన్యూ అధికారుల వద్ద తమ గోడును వెళ్లగక్కారు. దీంతో తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి ఈ ఆక్రమణల తొలగింపులో ఎదురైన సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కేంద్రీయ విశ్వవిద్యాలయం కోసం స్థల పరిశీలన చేసి గుర్తించిన తొమ్మిది ఎకరాలను స్వాధీనం చేసుకుని 48గంటల్లో ఆక్రమణలు తొలగించాలని ఆదేశిస్తూ కలెక్టర్ ఫోన్‌లో సూచించారు. ఇల్లు లేని నిరుపేదలకు వేరే చోట స్థలం కేటాయించాలని తహశీల్దార్‌కు మెసేజ్ పెట్టారు. అయితే తమకు నష్టపరిహారం చెల్లించాలని, లేని పక్షంలో వేరేచోట స్థలాలు కేటాయించాలని స్థానికులు డిమాండ్ చేశారు. దీనికి తహశీల్దార్ స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆందోళనకారులు నినాదాలు చేశారు. అయితే రెవెన్యూ అధికారులు పోలీసుల భద్రత నడుమ పేదలు వేసుకున్న పునాదులను జేసీబీతో తవ్వేశారు. ఎవరైనా అడ్డుకుంటే కేసులు నమోదు చేస్తామని కాశీబుగ్గ సీఐ పి.సూర్యనారాయణ అనడంతో నిరుపేదలు కన్నీటిపర్యంతమయ్యారు. సూదికొండవాసులు టీడీపీ పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరిని కలిశారు. తమకు న్యాయం చేయాలని కోరారు. దీనికి వెంకన్న చౌదరి స్పందిస్తూ పట్టా ఉంటే వాళ్లకి మరో చోట మహిళల పేరు మీద స్థలం ఇచ్చేలా చూస్తామన్నారు.

## ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలు

(మొదటిపేజి తరువాయి)

కాలేజ్, నారాయణ ఇంగ్లీష్ మీడియం, భాష్యం, గీతాంజలి స్కూల్స్, గాయత్రి కళాశాల, కాకినాడ ఆదిత్య, ఆదిత్య పీజీ కళాశాలతో పాటు ఎచ్చెర్ల వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ, చిలపాలెం శ్రీ శివానీ ఇంజనీర్ కళాశాలలో జరిగే పరీక్ష కేంద్రాలకు ప్రత్యేక పోలీస్ అధికారులు ఎస్పీ నియమించడంతో పాటు పరీక్ష సరళిని పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రాల వద్ద అభ్యర్థులు క్యూలైన్లో క్రమ పద్ధతిలో పరీక్షా గదులకు వెళ్లేటట్లు చర్యలు చేపట్టారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, వాచ్‌లు, మొబైల్ ఫోన్లు, తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా పోలీసులు అభ్యర్థులను తనిఖీ చేశారు.









## ఆదిత్యుని ఆలయానికి పోటెత్తిన భక్తులు

- కిటకిటలాడిన క్యూలైన్లు
- ఒక్కరోజే రూ.11లక్షలు ఆదాయం
- ఎండలో పడిగాపులు

**అరసవల్లి, ఫిబ్రవరి 23 (వార్త):** ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి ఆలయానికి ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు. క్యూలైన్లు కిటకిటలాడాయి. స్వామివారికి ఆదివారం ఒక్కరోజే టికెట్లు రూపేనా రూ.8,09,600లు, పూజలు, విరాళాల రూపంలో రూ.1,34,906, ప్రసాదాల రూపంలో రూ.2,51,675 ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ తెలిపారు. ఐఏఎస్ అధికారి సుబ్బారావు దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర్ శర్మ స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి ఆలయ సూపరింటెండెంట్ యస్ కనక రాజు స్వామి వారి ప్రసాదాలను అందజేశారు.





జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## రఘువర్మను ఎమ్మెల్సీగా గెలిపిద్దాం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 23 (వార్త):** శ్రీకాకుళం రైస్ మిల్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొని మాట్లాడారు. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ విజయానికి కృషి చేయాలన్నారు. అధ్యాపక వృత్తిలో ఉండి సమాజాన్ని తీర్చిదిద్దే గురువులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ, శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్సీ అబ్జర్వర్ గురజాపు రాము, ఆప్కా యూనియన్ సంఘాలు నాయకులు, ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.





# తిరువీధిలో.. దేవదేవుడు

*** నేత్రోత్సవం.. రథోత్సవం * మందసలో ఊరేగిన వాసుదేవ పెరుమాళ్ * భక్తిశ్రద్ధలతో స్వామి వారికి చక్రతీర్థం * తరలివచ్చిన భక్తజనం**



**మందస, ఫిబ్రవరి 23(వార్త):** శ్రీవాసుదేవస్వామి, దేవేరులతో తిరువీధుల్లో రథంపై విహరించాడు. అల వైకుంఠంలో ఉన్న శ్రీమన్నారాయణుడు ఇల భక్తుల వద్దకే భగవంతుడు వెళ్లి, పూజలను అందుకున్నాడు. భక్తులు తన్మయత్వంతో వెంటరాగా మందస పురవీధుల్లో ఊరేగాడు. శ్రీత్రిదండి దేవనాథరామానుజ జీయర్ స్వామి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు గోపినంబాళ్ల దాసుకూర్మా చార్యులు పాటు వేదపండితులు, అర్చకులు గోవిందా.. వాసుదేవా.. శ్రీమన్నారాయణా.. అంటూ స్వామి నామ స్మరణలు.. భక్తుల ఆనందనృత్యం.. లయబద్ధంగా సంగీతం.. కలబోసి స్వామి రథోత్సవం కనులపండువగా జరిగింది. అడుగడునా మహిళలు స్వామిని పసుపు, టెంకాయ, బూడిదగుమ్మడి, హారతిలతో నీరాజనాలను పలికారు. దారి పొడువునా ప్రతీ ఇంటి ముందు ముగ్గులు వేసి, స్వామిని ఆహ్వానించారు. రథోత్సవంలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష భర్త, టీడీపీ పలాస నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి, మాజీ సర్పంచ్ డుంకురు తిరుపతిరావు, దాసరి తాతారావు, దేవరశెట్టి మార్కండేయులు, వడ్డి చంద్రశేఖరం, జనసేన నాయకుడు సంతోష్ కుమార్ పండా తదితరులు



పాల్గొన్నారు. రాత్రి ద్వాదశరాధన, శ్రీపుష్పయాగం, దేవతో ద్వాసన కావించారు. ముందుగా యాగశాలలో వేద పండితులు హెూమాన్ని నిర్వహించారు. ఆలయ అభివద్ధి కమిటి ప్రతినిధులు శానాపతి కిషోర్ కుమార్, జామి ఈశ్వరవెంకటవం ప్రసాదరావు, జల్లు కాళీచరణ్, దేవరశెట్టి మార్కండేయులు, కరతల తిరుపతిరావు, శ్రీవాసుదేవ సేవాసమితి నాయకులు పాల్గొన్నారు.వాసుదేవ ఉత్సవ విగ్రహాలకు ఆలయ అర్చకులు చక్రతీర్థ స్నానం చేశారు.











## కళాకారుడు జానకిరామిరెడ్డికి సన్మానం

**టెక్కలి, ఫిబ్రవరి 23 (వార్త):** కళాకారుడు, కెమిస్ట్ సోదరుడు, జిల్లా ఈసీ మెంబర్ రంగాల జానకి రామ్ రెడ్డి దంపతులకు టెక్కలి డివిజన్ ఈసీ మెంబర్‌ల ఆధ్వర్యంలో శ్రీకాకుళం డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శిష్టు జగం చేతుల మీదుగా ఆదివారం సాయి కృష్ణ యోగాశ్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు శిష్టు జగం, పలువురు ఈసీ మెంబర్లు మాట్లాడుతూ ఇచ్ఛాపురం మండలం మశాకపురానికి చెందిన ప్రముఖ జానపద సంగీత కళాకారుడు, కెమిస్ట్ సోదరుడు ఈసీ మెంబర్ జానకి రామిరెడ్డి ప్రతిభకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం ఎంతో గొప్ప విశేషమని కళాకారుడు జానకి రామ్ కి అభినందనలు తెలిపారు. సంగీత సాహిత్య జానపద కళా రంగంలో అందించిన విశిష్ట సేవలకు తెలుగు వెలుగు జాతీయ సాహితీ వేదిక నుంచి వివేకనంద జయంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడ శ్రీ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నంది బహుమతి అందించిన విషయం గుర్తు చేసి ఈ సందర్భంగా ఆయనను సన్మానించినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో పేరు ప్రఖ్యాతలు గడించాలని అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జానకిరామి రెడ్డితో పాటు సతీమణి మాతృమూర్తిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్‌లు పాండవ సంతోష్, తర్లనా అశోక్, మహేష్, బాలకృష్ణ, వెంకట్రావు సురేష్, పలువురు ఈసీ మెంబర్లు, స్థానిక కెమిస్ట్ సోదరులు ఉన్నారు.

## సంతబొమ్మాళిలో ఎర్రన్న జయంతి వేడుకలు



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 23(వార్త):** కింజరాపు ఎర్రన్నాయుడు 68వ జయంతి వేడుకలు ఆదివారం సంతబొమ్మాళిలో ఘనంగా జరిగాయి. తెలుగు దేశం నాయకులు ఆధ్వర్యంలో స్థానిక ఖాదీ బండారు వద్ద ఎర్రన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించి నివాళులు అర్పించారు. ప్రజా సేవలో తిరుగు లేని నాయకుడుగా పేరొంది మచ్చ లేని నేతగా ప్రజలు గుండెల్లో నిలిచి పోయారని పలువురు కొనియాడారు. అనంతరం నిమ్మాడ లో ఎర్రన్న ఘాట్ వద్దకు వెళ్లి నాయకులు వెళ్లి నివాళులు అర్పించారు. సంతబొమ్మాళి పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చల్ల జగ్గారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు బాడాన రమణమ్మ, మాజీ సర్పంచ్ మెండ అప్పారావు, నీటి సంఘం అధ్యక్షులు అల్లు రమేష్ కుమార్,బొడ్డేపల్లి సత్యన్నారాయణ, నారం బోడెన్న, మెండ త్రినాథ్, తంగి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## గాదెకు ఉపాధ్యాయ సంఘాల మద్దతు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి23 (వార్త):** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న డాక్టర్ గాదె శ్రీనివాసులు నాయుడుకి పలు ఉపాధ్యాయ సంఘాలు మద్దతిస్తున్నాయని వక్తలు తెలిపారు. ఆదివారం శ్రీకాకుళంలోని పీఆర్‌టీయూ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పీఆర్‌టీయూ, ఏపీటీఎఫ్ 1938, ఎస్టీయూ, ఆర్‌యూపీపీ, పీఈడీ, పీడీ బీటీఏ సంఘ నాయకులు పాల్గొన్నారు. ఎంఎల్సీ ఎన్నికలకు సంబంధించి పరిస్థితిని సమీక్షించారు. రెండుసార్లు ఎంఎల్సీగా అనుభవం ఉన్న శ్రీనివాసులనాయుడు ఉపాధ్యాయ సమస్యలపై పోరాడిన సత్తా ఉన్న నేతను పలువురు కొనియాడారు. ఆయన హయాంలో సాధించిన సమస్యలను ఈ సందర్భంగా పలువురు గుర్తుచేశారు. మరోసారి ఎమ్మెల్సీగా గాదె శ్రీనివాసులనాయుడిని గెలిపిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టియు రాష్ట్ర కార్యదర్శి ఎం గిరిప్రసాద్, సిపిఎస్ కన్వీనర్ తిరుపాల్, జిల్లా అధ్యక్షులు తంగి మురళీమోహన్, ప్రధాన కార్యదర్శి దానేటి కేశవరావు, ఏపీటీఎఫ్ 1938 అధ్యక్షులు బి వెంకటేశ్వర్లు, ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్వీ రమణమూర్తి, జీవీ రమణ, ఆర్ యూపిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జి మల్లేశు, కే పద్మావతి, వీరయ్య, గంగన్న, వ్యాయామ సంఘ ప్రధాన కార్యదర్శి సాంబమూర్తి, ప్రధానోపాధ్యాయుల సంఘ బాధ్యులు సిహెచ్ జగన్, ఎస్సీ ఎస్టీ సంఘ బాధ్యులు ఎస్ ప్రసాద్, ఎపీయూస్ జిల్లా అధ్యక్షులు దుప్పల శివరాం ప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546